

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 11 | మార్చి | 2026 ◆ పేజీలు : 13


## అంత్య పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మార్చి 10 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లు పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో అంత్య పుష్కరాల ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య,ప్రణాళిక శాఖల అధికారులతో

మిగతా 2 లో...




# త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం
- రాష్ట్ర రవాణా బిసి

**సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి):** గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం పై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ విద్య, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి పోలీస్ రవాణా తదితర శాఖల అధికారులతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు ఆయా శాఖల ద్వారా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ

మిగతా 2 లో...



## వీధిలైట్ల కొనుగోలులో ఆరు లక్షల గోల్ మాల్...

గ్రామసభ ఆమోదం లేకుండా 2 లక్షలు డ్రా..

ట్రాక్టర్ డీజిల్ లో అడ్వాన్స్ పేరుతో 80 వేల రూపాయలు మాయం...

- వార్డు సభ్యులకు సంబంధం లేకుండా సర్పంచ్ ఇష్టారాజ్యం...
- నిలదీసిన గ్రామ ప్రజలు
- విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్

**గోవిందరావుపేట / ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పసర గ్రామ పంచాయతీలో మంగళ వారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎజెండా ప్రవేశ పెట్టగా గ్రామ సమస్యలపై ప్రజలు నిలదీశారు.వీధి లైట్ల కొనుగోలులో జరిగిన అవకతవకలపై ప్రశ్నల వర్షం కురిపించారు.గ్రామంలో 490 వీధి లైట్లు కొనుగోలు విషయంలో

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతినపూర్తిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర వెంకటాపూర్ మండలకేంద్రంలో,నల్లగుంట, ఎల్లారెడ్డిపల్లె గ్రామాలలోని నిర్మాణదశలో

మిగతా 2 లో...

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- విసి లో పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 10 ( ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 12 వ తేదీన స్థానిక సంస్థల, ఇతర ప్రజాప్రతినిధులతో నిర్వహించు శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం

మిగతా 2 లో...

## అంత్య పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు ఏప్రిల్ 30 వరకు శాశ్వత పనులను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, విద్యుత్, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు, భక్తులు సురక్షితంగా స్నానం చేసేలా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వైద్య శాఖ అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని తరచూ పరిశీలిస్తూ సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వెంకటాపూర్,నల్లగుంట,ఎల్లారెడ్డి పల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ,వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని అన్నారు.ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ వుతున్నాయా అని ఆరా తీశారు.ఏ కారణాలచేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ,వెంకటాపూర్ గ్రామసర్పంచ్ మామిడి శెట్టి సుగుణ,రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ మిల్కురి ఐలయ్య,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

(మొదటి పేజీ తరువాయి...)


దోహదపడుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 12 వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, దాని ప్రకారం జూన్ 12 వ తేదీ వరకు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ పిలుపునిచ్చారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12 న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పది థీమ్ లను వివరించాలన్నారు. గ్రామస్థాయి నుంచి వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్న వారి సంఖ్య, ఇతర వివరాలన్నీ క్రోడీకరించాలాన్నారు. ఆయా అంశాలను సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమిస్తున్నామన్నారు. ఈనెల 12 న ప్రజాప్రతినిధులకు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని ఆయా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేసినందున దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డిఆర్డిఓ, డిఎంహెచ్వో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీధిలైట్ల కొనుగోలులో ఆరు లక్షల గోల్ మాల్...

(మొదటి పేజీ తరువాయి...)



ప్రస్తుత మార్కెట్ లో 1900 కు వచ్చే వీధి లైట్లను 3740 రూపాయలకు కొనుగోలు చేయడం జరిగింది.ఈ విషయంలో ఆరు లక్షల రూపాయల అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. అదేవిధంగా 490 లైట్లకు గాను 350 లైట్లు మాత్రమే తీసుకువచ్చి 150 లైట్లు స్వాహా చేశారు. అదేవిధంగా ట్రాక్టర్లకు డీజిల్ పోసే విషయంలో రోజుకు మూడు లీటర్లు మాత్రమే ఖర్చు అవుతుండగా 10 లీటర్లు పోసినట్లు రికార్డు చేసుకుని రెండు నెలల్లో రెండు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారు.గతంలో రెండు సంవత్సరాలకు ట్రాక్టర్ డీజిల్ ఖర్చు 4 లక్షల రూపాయలు కాగా ఈ పాలక వర్గం వచ్చిన తర్వాత రెండు నెలల్లో రెండు లక్షల రూపాయలు డీజిల్ పేరుతో స్వాహా చేయడం పట్ల ప్రజలు నిలదీశారు.ప్రశ్నించిన వార్డు సభ్యుడిపై సర్పంచ్ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించిందని వార్డు సభ్యుడు గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు.15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ సభ ఆమోదం లేకుండా ఇష్టానుసారంగా ఖర్చు చేసినట్లు తెలిపారు.కొంత మంది వార్డు సభ్యులు సభ వేదిక నుండే సర్పంచ్ మాకు సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని గ్రామస్తులు వేదిక వద్దకు దూసుకు వచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్,పంచాయతీ అధికారులను నిలదీశారు. ఒక దశలో సభలో గందర గోళ వాతావరణం నెలకొంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల ప్రజలు మండిపడ్డారు.రెండు నెలలు కాకముందే పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి ఎంతో అభివృద్ధి చేస్తుందని ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా చేసేదని నిలదీశారు. గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందని,పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదని,కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం విఫలం చెందిందని ప్రజలు ఆరోపించారు.సోషల్ మీడియాలో




ప్రచారానికి పరితమితం అయ్యారని విమర్శించారు. వెంటనే సంబంధిత సర్పంచ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామసభ తీర్మాణం చేసింది.దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు.లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్,కడారి నాగరాజు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ››› పసర పంచాయతీలో అవినీతిపై విచారణ జరిపించాలి...సిపిఎం

పసర గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టి బాబు గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచ్ గా అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాక ముందే లక్షల రూపాయలు దుర్వినియోగానికి పాల్పడి వారి నిజ స్వరూపాన్ని చూపించారని విమర్శించారు. పాలక వర్గంలో ప్రశ్నించిన వార్డు మెంబర్లపై అరాస్మెంట్ కేసు పెడతానని బెదిరించడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. బెదిరింపులతో పాలన కొనసాగించలేరని అన్నారు. లైట్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా టాక్టర్ డీజిల్ పేరుతో 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామసభ ఆమోదం లేకుండా రెండు నెలల్లో డీజిల్ పేరుతో రెండు లక్షలు కాజేయడం రోజుకి 80 కిలోమీటర్లు తిరిగి నట్లుగా తప్పుడు లెక్కలు చూయించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వెంటనే వాటిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

, ప్రజలకు పారదర్శకమైన సామర్థవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. 10 ముఖ్య అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తిచేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంత మంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని వారు వెంటనే మార్కింగ్ చేసుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచులు గృహ నిర్మాణ శాఖ ఏఈలు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్ లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అదేవిధంగా 2026 , 27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో విద్యా ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు ఉప సర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు 99 రోజుల పాటు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం లక్ష్యాలు అమలు విధానాలను జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి వివరించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ ఈ చలమా రెడ్డి, డి ఈ గాయత్రి, డీఈవో గిరి రాజు గౌడ్, డిఆర్డిఓ మేన శీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, రవాణా శాఖ డిటిసి సురేష్ రెడ్డి, కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి, తదితరులు వివిధ గ్రామాల సర్పంచులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి లో జెండర్ రిసోర్స్ భవనం ప్రారంభం

అనంతరం ఎల్కతుర్తి లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే ఉద్దేశంతో మహిళ సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలకు రూ.1000 కోట్లు కేటాయించాలి

**హనుమకొండ మార్చి 10 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు సబ్సిడీగా కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక (సహకార) సంఘాల అభివృద్ధి, సంక్షేమ సమాఖ్య రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (హైదరాబాద్) కు అనుబంధంగా ప్రాథమిక విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలు 1964 కేంద్ర, రాష్ట్ర సహకార చట్టం ప్రకారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో 11 నుంచి 15 మంది సభ్యులతో ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ పొందుతాయని తెలిపారు.అయితే గత ఒక సంవత్సరంగా కొత్త సొసైటీల రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని, ఆన్‌లైన్ సీసీజీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. అలాగే విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పాలక మండలిని నియమించాలని, సొసైటీల ద్వారా విశ్వ బ్రాహ్మణులకు ఉపాధి, వృత్తిపరంగా ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.2023–24 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీ కార్పొరేషన్లకు అనుబంధంగా ఉన్న కోఆపరేటివ్ సొసైటీలకు ఒక్కొక్కటికి రూ.10 లక్షల సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు.కాబట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు వచ్చి 11 బీసీ కులాల ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించి సొసైటీలకు సబ్సిడీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోలోజు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాచనపల్లి కవిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచనపల్లి రజిత నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం



**పరకాల, మార్చి 10, (ప్రజా జ్యోతి):** సిపిఎం పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ కు పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని సి ఎస్ ఐస్కూల్ పక్కన పిడుగుబండ వెళ్లే దారిలో వివిధ కులాలకు చెందిన స్మశాన వాటిక ఉంది వెంటనే రోడ్డు మరియు కరెంట్ పోల్స్ స్తంభాలు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పిడుగు బండ ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న 15 కుటుంబాలకు వీధిలైట్లు మరియు రోడ్డు నిర్మాణం వాటర్ పైప్ లైన్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శాంతి కుమార్, చేరాలు, బన్నీ, బోట్ల సునీత, చుక్క మానస,మడికొండ రవళి, స్రవంతి,సిపిఎం నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుర్ల జన్మదిన వేడుకలు

- పండ్లను పంపిణీ చేసిన ఆరె సంఘం నాయకులు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10, (ప్రజా జ్యోతి):** ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక సంయుక్త నిర్వహణలో ఆరె సంక్షేమ సంఘం మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా మంగళవారం రోజు హనుమకొండ లోని వారి నివాసంలో కేక్ కట్ చేసి,పండ్లను పంపిణీ చేసి,నాగుర్ల వెంకన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరె సంఘం నాయకులు పేర్వాల లింగమూర్తి,కొల్లూరి కందే రావు, డాక్టర్ మోటె చిరంజీవి మాట్లాడుతూ ఆపదలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేటువంటి నాయకుడు నాగుర్ల వెంకన్న అని, ఉద్యమకారుడిగా అనేకమంది ఉద్యమకారులను ఆదుకున్నటువంటి నేతగా గుర్తింపు పొందాడు.ఆపద కాలంలో పార్టీకి అండగా ఉంటున్నటువంటి ఆర్య సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లును రానున్న రాజ్యసభ ఎన్నికలలో టికెట్ ఇచ్చి రాజ్యసభకు పంపాలని కేసీఆర్, కెటీఆర్ లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొల్లూరి కండె రావు,ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. మోటె చిరంజీవి,ఆరె సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**హసన్‌పర్తి,మార్చి10 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముంజ మహేందర్ ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం తాడి చెట్టు ఎక్కుతున్న సమయంలో మోకు జారిపోవడంతో పై నుంచి కిందపడినట్లు తెలిసింది.గాయపడిన మహేందర్‌ను వెంటనే హన్మకొండలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గీత కార్మిక వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న ముంజ మహేందర్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు చింత మహేందర్, ముంజ సంతోష్, చిర్ర రమేష్, జనగాం రాజు తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

# రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాములు







**పరకాల, మార్చి 10 (ప్రజాజ్యోతి)** ఆత్మ పరకాల డివిజన్ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ రెండు రోజుల రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాములు పాల్గొని మాట్లాడారు., నేల ఆరోగ్యం పరిరక్షణ కొరకు రైతులు చేయవలసిన పనులు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా రైతులు నేలకు అవసరం మేరకు మాత్రమే దున్నుకోవాలని, ఎక్కువసార్లు దున్నినటిలైయితే నెలలో సేంద్రియ కార్బన్ తగ్గిపోతుందని అదే విధంగా వివిధ పంటలలో నత్రజని, వాడకం మెలకువలను, అది నత్రజని బురద పదనులో వేసుకోవాలని వీలైనంత మేరకు ఎక్కువసార్లు వేసుకోవాలని సూచించారు. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని, పొటాషియం తప్పక రైతులు అన్ని పంటలలో సిఫారసు మేరకు వేసుకోవాలని మరి ముఖ్యంగా రైతులు వివిధ పంటల వచ్చేటువంటి అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలని తద్వారా నేలలో కార్బన్ వృద్ధి చెంది నేలలో సూక్ష్మజీవులు సాంద్రత పనితనం పెరిగి పోషకాల యొక్క వినియోగ సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. అదే విధంగా రైతులు రాబోయే రబీ పంట తర్వాత విధిగా భూసార పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని, పరీక్ష ఆధారిత ఎరువులను వివిధ పంటలలో వాడినట్లయితే నేల ఆరోగ్యం తో పాటు రైతులకు ఆర్థికంగా లాభంగా ఉంటుంది మరియు నేల నీటి వాతావరణ కాలుష్యం తగ్గించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పరకాల కె జగదీశ్వర్ రెడ్డి, ఏవో పరకాల ఎస్ శ్రీనివాస్, ఏఈఓ లు శైలజ, రజాక్ ,కాటం రాజు, రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను కలిసిన నాగుర్ల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 10, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్), బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం నాగుర్ల వెంకటేశ్వర్లు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.నాగుర్ల వెంకటేశ్వర్లును కేసీఆర్, కేటీఆర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనమండలి సభ్యుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల పక్షాన ఇచ్చిన హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి



**హసన్ పర్తి,మార్చి-10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ హైకోర్టు ఉద్యమకారులకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్(టియుఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత కీలకమైన మిలియన్ మార్చ్ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై 2011 మర్చి 10న జరిగింది.మంగళవారం టియుఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద మిలియన్ మార్చ్ యాదిలో... ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమమే ఊపిరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం యవ్వనాన్ని ధారపోశారన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధముగా . హైకోర్టు తీర్పును గౌరవించి త్వరగా ఉద్యమకారులను గుర్తించడానికి సబ్ కమిటీ వేసి ఆదుకోవాలన్నారు.ఈనెల 16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఒకవేల కాలయాపన చేస్తామంటే అన్ని ఉద్యమ సంఘాలు ఒక్కటై ఉద్యమాన్ని ఉధృతం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకిరెడ్డి,రాష్ట్ర నాయకులు కనకం కుమారస్వామి,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిలువేరు రమేష్,ఫోరమ్ నాయకులు కల్లిపెల్లి రాజు,సౌరం నాగరాజు,బుర్ర రవి, మచ్చ మొగిలి, ముక్కెర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి లో నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు



**హసన్‌పర్తి,మార్చి-10(ప్రజాజ్యోతి):** నీటి సమస్యతో ఆగ్రహించిన మహిళలు మంగళవారం రోడ్డెక్కారు. కరీంనగర్–హన్మకొండ ప్రధాన రహదారిపై ధర్నా చేసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం హసన్‌పర్తి పురపాలక కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు.నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతోనే ఈ ఆందోళనకు దిగాల్సి వచ్చిందని మహిళలు తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హసన్‌పర్తి ఎస్సై దేవేందర్ ఆందోళనకారులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు పురపాలక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నీటి సరఫరా నిలిచిపోయిందని మహిళలు ఆరోపించారు. పలుమార్లు సంబంధిత ఇంజినీర్లు, పర్యవేక్షకులకు తెలియజేసినా ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## నాగుర్ల జన్మదిన వేడుకలు





**పరకాల, మార్చి 10, (ప్రజా జ్యోతి):** తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ల జన్మదినాన్ని మంగళవారం పరకాలలో ఘనంగా నిర్వహించారు. పరకాల మండల ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన, ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.తదుపరి పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే నాయకుడు నాగూర్ల వెంకన్న అని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ యజమానులు, వ్యాపారులు, నాగూర్ల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్





- **పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం**

**భీమదేవరపల్లి మార్చి 10 (ప్రజా జ్యోతి)**

హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవి) పాఠశాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులతో మాట్లాడిన మంత్రి, వచ్చే నాలుగు రోజులు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంత్రి పరిశీలించారు. భోజన నాణ్యత, వంటశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవి విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో సత్సంభాషణ జరిపి వారి చదువులు, వసతి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాసానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డీఈఓ సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో ఘనంగా 'నాగూర్ల' జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, మార్చి 10 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు అందరు కలిసి నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి బానసంచా పేలిస్తూ జంక్షన్ లో ఘనంగా నాగూర్ల జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, ఆత్మగూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మి యా, ప్రధాన కార్యదర్శి దువ్వదుంక రాజన్న, దామెర మండల అధ్యక్షులు దామెర కుమారస్వామి, ఉద్యమకారులు లింగమూర్తి, వంగేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

## తక్కళ్ళపహాడ్ లో పశువైద్య శిబిరం



**దామెర /తక్కళ్ళపహాడ్, మార్చి 10 (ప్రజాజ్యోతి):** దామెర మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈరోజు తక్కళ్ళపహాడ్ గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దాడి వసంత రమేష్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక హాజరై పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాలానుగుణంగా ప్రభుత్వం అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తమ పశువులకు విధిగా తప్పకుండా ఇప్పించాలని తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పశువులలో పునరుత్పత్తి శక్తి పెరిగి పాల దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలిపారు. రైతులు పశువులకు టీకాలు ఇప్పించడం నిర్లక్ష్యం వహిస్తే వ్యాధి బారిన పడడం వల్ల పాల దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులకు సూచించారు. పశువులకు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాడి రమేష్, దామెర విఎల్వో గంధం లక్ష్మణ్, సిబ్బంది సారంగం, శంకర్, సరిత, భరత్ రైతులు బండారి రాజేందర్, దాడి నాగరాజు, సారా మనేష్, కేతనబోయిన చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన






**హసన్‌పర్తి,మార్చి-10(ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. హసన్‌పర్తి, వంగపహాడ్, మల్లారెడ్డిపల్లి, నాగారం గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో హసన్‌పర్తి సీఐ చేరాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఖాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ ఏసిపి నర్సింగరావు హాజరై మాట్లాడారు. గుడుంబా, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు కష్టాల్లో పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు సాధ్యమవుతుందని తెలిపారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో గంజాయి విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. వంగపహాడ్ గ్రామంలోని ప్రధాన కూడలిలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు అధికారులను స్థానిక ప్రజలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరాలు, ఎస్సైలు రవి, దేవేందర్, ఆదాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మద్యపాన నియంత్రణ శాఖ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 'నాగూర్ల' జన్మదిన వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన ఆరెకుల సంఘ నాయకులు**



**ఎల్కతుర్తి మార్చి 10 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు, అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లుకు జిల్లా, మండల, గ్రామ స్థాయి ఆరెకుల బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా సమాజ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ఎల్కతుర్తి మండల ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు, మండల ప్రధాన కార్యదర్శి హింగే రవీందర్, మండల ఉపాధ్యక్షులు ఎనకమూరి బిక్షపతి, బూర్గుల ఫిరోజి, సహాయ కార్యదర్శులు వరికిల కృష్ణ, హింగే రమేష్, కరెట్ల పెల్లి రమేష్, ఇరువాలా శంకర్, అలాగే ఆరేపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియూటిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**శాయంపేట మార్చి 10 ప్రజా జ్యోతి :** ప్రొగ్రెసివ్ రికటగ్నైజ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సంధ్య అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనదని తెలిపారు. మహిళలకు ఏ బాధ్యత అప్పంగించిన సమర్థవంతంగా పని చేసి తమ ప్రతిభను నిరూపిస్తారని అన్నారు. మహిళల అభ్యున్నతికి పిఆర్టియుటిఎప్ అనేక జివోలు తీసుకొచ్చిందని తెలిపారు. సమాజంలో మార్పుకోసం మహిళా ఉపాధ్యాయులు మరింతా కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మహిళా ఉపాధ్యాయులకు 6సిఎల్ఎస్ చైల్డ్ కేర్ లీవ్ సర్వీస్ మొత్తంలో వాడుకునే విధంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి సహకారంతో త్వరలో జివో తీసుకస్తామని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆరేయుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మండల అధ్యక్షుడు రాజా యుగేంధర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రాథోడ్ ఉపాధ్యాయులు కిరణ్మయి అంజనీ, రేఖాదేవి, కవిత ప్రవీణ శ్వేత సురేందర్, సోంబాబు శర్మ, స్వామి లక్ష్మీనారాయణ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంట రైతు ప్రదర్శన క్షేత్రం



**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజా జ్యోతి** ఎన్నారై సీడ్స్ వారి మిర్చి పంట రెడ్ గోల్డ్ (341) రకం ముళ్లకట్ట గ్రామంలో జరిగింది రైతు ఆతుకూరి సమ్మయ్య ఒక ఎకరం మిర్చి ఎన్నారై రెడ్ గోల్డ్ అంట వేసినాడు ఈ యొక్క పంట గూర్చి ఎన్నారై సీడ్స్ వైస్ ప్రెసిడెంట్ కాకుమాను సాంబశివరావు మాట్లాడుతూ ఈ రెడ్ గోల్డ్ మిర్చి రకం చీడపీడల నుండి పై మూడుతా కింది ముడత బాగా తట్టుకుంటుంది ఇంత ప్రతికూల పరిస్థితుల్లో కూడా పిండి నల్లి నుండి బాగా తట్టుకుంది అని రైతు సమ్మయ్య గారు చెప్పినారు ఈ యొక్క పంట ఒక ఎకరానికి 30 నుంచి 35 క్వింటాలు వస్తుందని రైతు సమ్మయ్య ఆశాభావం వ్యక్తం చేసినాడు ఈ రైతు ప్రదర్శన క్షేత్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులను తీసుకువచ్చి ఈ యొక్క పంట గురించి వివరించడం జరిగినది పంట చూసిన రైతులు రెడ్ గోల్డ్ మిర్చి రకం చాలా మంచిగా ఉంది మరియు చీడపీడలను కుచ్చు ముడతలను బాగా తట్టుకుంది ఈ యొక్క రకానికి పెట్టుబడి కూడా చాలా తక్కువ పెట్టినాను అని రైతు ఆశాభావం వ్యక్తం చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం ఆర్ఎంలు సతీష్ శేఖర్ నల్లగొండ డిస్టుక్ ఎంప్లాయ్ సైదులు వరంగల్ ఎంప్లాయి రమేష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- **ఈగల్ టీం ఇన్స్పెక్టర్ గోపి**



**శాయంపేట మార్చి 10 ప్రజా జ్యోతి :** మత్తు పదార్థాలకు విద్యార్థులు యువత దూరంగా ఉండాలని ఈగల్ టీం ఇన్స్పెక్టర్ గోపి అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో శాయంపేట పత్తిపాక గట్ల కనపర్తి పాఠశాల విద్యార్థులకు అదేవిధంగా కస్తూర్బా గాంధీ ఎం జె పి పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఈగల్ టీం ఇన్స్పెక్టర్ గోపి మాట్లాడుతూ గుట్కా డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వాడడం వల్ల శారీరక సమస్యలు వస్తాయని అన్నారు. ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహిస్తూ అబ్జర్వ్ చేయాలని కోరారు. పిల్లవాని ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత డాక్టర్స్ ను సంప్రదించి టెస్టులు చేయించుకోవాలని కోరారు. డ్రగ్స్ ఎవరైనా సేవించిన అమ్మకాలు జరిపిన 87126 7 11 11 నెంబర్ కు వాయిస్ కాల్ చేయవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. డ్రగ్స్ కాకుండా కల్తీ కల్లు అమ్మిన కూడా సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ సేవించిన వ్యక్తులు టెస్టులు చేయించుకోవడానికి 1908 కు కాల్ చేస్తే సంబంధిత అధికారులు వారిని టెస్ట్ చేస్తారని తెలిపారు. ఇది వరంగల్ కేంద్రంలో ఉందని వెల్లడించారు. టెస్టులు చేయించుకున్న వ్యక్తులను మొదటిసారి డ్రగ్స్ సేవించినట్లయితే వారికి ఎలాంటి కేసులు లేకుండా వదిలిపెడతారని అన్నారు. మరొకసారి డ్రగ్స్ సేవిస్తే కేసు నమోదు చేసి జైలుకు తరలిస్తారు అన్నారు. విద్యార్థులు యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం మత్తు పదార్థాల కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు,ఎస్సై పరమేష్, పోలీస్ సిబ్బంది ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ విప్లవం దిశగా మరో అడుగు

- **రాయపర్తి మండల ప్రభుత్వ పాఠశాలలకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ కంప్యూటర్ల బహుకరణ**

**రాయపర్తి,మార్చి 10, ప్రజాజ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను చేరువ చేయడమే లక్ష్యంగా, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తన సామాజిక బాధ్యతలో భాగంగా (సి ఎస్ ఆర్) వరంగల్ జిల్లా, రాయపర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లను బహుకరించింది. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా కోలన్ పల్లి జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి మరియు సి.ఎస్.ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ప్రపంచంతో పోటీపడేలా ఎదగాలన్నదే మా ఆకాంక్ష. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాం, అని పేర్కొన్నారు. సాంకేతిక విద్య అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ టి.ఎం. కృష్ణమాచారీ , గందె ప్రభాకరం , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రఘురాం, శ్రీనివాస్, శ్రీధర్ ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని ఈ డిజిటల్ విప్లవానికి మద్దతు తెలపడం విశేషం.




## ప్రతి ఒక్కరు డ్రగ్స్ కి దూరంగా ఉండాలి



**ధర్మసాగర్, మార్చి10(ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం లోని పలు గ్రామాల్లో ధర్మసాగర్ పోలీసులు, నార్కోటిక్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నార్కోటిక్ ఎస్సై సందీప్ పాల్గొని విద్యార్థులు, యువతకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు ఆడుకునేందుకు ఆటవస్తులను పంపిణీ చేశారు. ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరసింహారావు, దిలీప్, రవీంద్రా చారి, ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగారం శ్రీనివాస్, స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో ఆర్ బి ఎస్ కే వైద్య పరీక్షలు



**ములుగు /దేవగిరిపట్నం, మార్చి 10 (ప్రజాజ్యోతి ):** ములుగు మండలం లోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, శ్రీలత, ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మల్లికార్జున్ డాక్టర్ శ్రీలత అలాగే వైద్యులు డాక్టర్ అరవింద డాక్టర్ మనోహర్ డాక్టర్ పవన్ డాక్టర్ వినోద్ డాక్టర్ జాన్సన్ డాక్టర్ సునీత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి డాక్టర్ సుజిత్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి పాఠశాల హెల్త్ సూపర్వైజర్ దీపిక, ఫార్మసీ ఆఫీసర్ మాధురి ఏఎన్ఎం సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కాళేశ్వరం గ్రామ సర్పంచ్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరినట్టుగా విశ్వాసనీయ సమాచారం మంగళవారం రోజున హైదరాబాదులో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మోహన్ రెడ్డి చేరినట్టుగా విశ్వాసనీయ సమాచారం గతంలో టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి తాజా ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచిన మోహన్ రెడ్డి టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ లో కలవడం తో కాళేశ్వరం గ్రామం అభివృద్ధి మరింతగా ముందుకు సాగే అవకాశాలు చాలా ఉన్నాయని కాళేశ్వరం అభివృద్ధి కోసం గ్రామ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పగానే చెప్పినట్టుగా కాళేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి సమాచారం.

## కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరం : బిజెపి జిల్లా నాయకుడు దుబ్బరాజశేఖర్



**కొడకండ్ల, మార్చి 10 (ప్రజాజ్యోతి ):** కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరమని బిజెపి జిల్లా నాయకుడు దుబ్బ రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ జరిగిన కార్యక్రమానికి కొడకండ్ల మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దుబ్బ రాజశేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బిజెపి నీతి, నిజాయితీ నిబద్ధత కలిగి అనేకమంది కార్యకర్తల త్యాగాల ఫలితంగా నేడు కొనసాగుతూ 22 రాష్ట్రాలు రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలో కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ ఇచ్చి ప్రతి ఒక్కరికి బిజెపి ఆశయాలు క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించి ప్రజాక్షేత్రంలో బిజెపి శ్రేణులు అనుసరించాల్సిన విధానం పై రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం కోసం వ్యూహ రచన ఈ శిక్షణ తరగతుల ద్వారా బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో ఆరు సెషన్స్ లో శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శులు దామెర ఆంజనేయులు, ధారావత్ పరమేష్ జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు శ్రీను నాయక్, వనిత నాయక్, మండల నాయకులు రమేష్, ఉపేందర్, కమలాకర్, ఉమేష్, అర్జున్, అజయ్ నాయక్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా గులాం బాబా, భరత్ కుమార్





**ఖానాపురం /మార్చి 10 (ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం గ్రామీణ వైద్యుల నూతన సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అనుభవిద్యుల సంఘం సమాఖ్య సహాయ ప్రధాన కార్యదర్శి ఎ. వెంకటనారాయణ ప్రకటించారు. నూతన సంఘం మండల అధ్యక్షుడు గులాం బాబా, ప్రధాన కార్యదర్శి కే. భరత్ కుమార్, ఉపాధ్యక్షుడు అంకుషా వలి, కోశాధికారి డి. వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారు కే. పిచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం. రాజు,కె. వెంకటేశ్వర్లు, శ్రీరాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటనారాయణ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలలో ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై కేసుల పేరుతో వివిధ ఆంక్షలు విధిస్తూ వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం బాధాకరమన్నారు. గ్రామీణ వైద్యులను నిర్మూలించేందుకు కొంతమంది కంకణం కట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎలా ఆపలేరో మరుమూల గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను నిర్మూలించడం సాధ్యం కాదనన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో గుడి బడి లేని గ్రామాలు ఉండొచ్చేమో కానీ, గ్రామీణ వైద్యుడు లేని గ్రామాలంటూ లేవని, గ్రామీణ వైద్యులు వారి పరిమితి మించి వైద్యం అందించొద్దని సూచించారు. తమ పరిధిలో చికిత్స అందించని రోగులను ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు జానీ మియా, వీరస్వామి, యాకుబ్ అలీ, భద్రయ్య, శ్రీనివాస్,ఐలయ్య, వీరన్న, మధు, అనిల్, వెంకన్న, యాకాంతం, యాకయ్య తదితరులున్నారు.

## ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం
- 219 మందికి వైద్య పరీక్షలు





**గణపురం ప్రజాజ్యోతి మార్చి 10** ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మిషన్ 99 లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 219 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిషా బేగం డాక్టర్ రాజ్ కుమార్ , గణేష్ , శ్రీనివాస్, రాహుల్ లు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి, సుచరిత, నిహారిక, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఏఎన్ఎంలు ఆశాలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మకంచ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి ):** జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఎస్సీ బాలుర హాస్టల్ ని అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హాస్టల్ పరిసరాలను, కిచెన్ గదిని తదితరవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి హాస్టల్ ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలని అలాగే వంట కి సంబందించి తాజా కూరగాయలను మాత్రమే వాడాలని విద్యార్థులకి మంచి భోజనం పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## త్రాగు నీటి సమస్య తీర్చేందుకే బోరు బావి ఏర్పాటు

- గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 10** వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు వేస్తున్నట్లు గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని నర్సరీ ప్రాంతంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన నర్సరీ కోసం బోర్ వేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం బోర్ బావిలో సరిపడా నీళ్లు పడ్డాయని ప్రజల అవసరాల కోసం కూడా ఈ నీటిని అందిస్తామని తెలిపారు. వేసవికాలంలో కాలనీవాసులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బోర్ పాయింట్ వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ యే మన అందరి ధ్యేయం : ఎస్.ఐ చింత రాజు గౌడ్



**కొడకండ్ల, మార్చి 10 (ప్రజాజ్యోతి ):** డ్రగ్స్, గంజాయి మహమ్మారి కీ యువత బానిసలు కావడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నారని వీటిని రూపుమాపేందుకు డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం మని, ఎస్ ఐ చింత రాజు గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొడకండ్ల , రామవరం, మొండ్రాయి, ఏడునూతుల గ్రామాల్లో పోలీస్ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన యువతకు చెడు మార్గం నుండి విముక్తి చేయడం కోసం అవగాహన చేపట్టిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మంచి స్నేహితులు ఉండాలని, చదువులో, క్రీడలలలో రాణీంచాలని, చదువు ,ఆట ఉంటే, చెడు స్నేహితులు రారని, ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఎస్.ఐ సుదర్శన్ యాదవ్ డ్రగ్స్ కు అలవాట్లు ఉంటే జరిగే నష్టం గురించి పలు విడియో చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు, డ్రగ్స్, గంజాయి అమ్మెవారి, గూర్చి పోలీస్ కు సమాచారం ఇవ్వడం కోసం 1908 కీ సమాచారం ఇవ్వాలని, ఈ విషయం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు, క్రీడా సామగ్రి లను ,స్వీట్లను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, పోలీస్ సిబ్బంది , యువకులు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ఢిల్లీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశా వతి ప్రతిభకుగాను ఢిల్లీలో మార్చి 10నుండి 13వరకు జరిగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి వంశావతి మంగళవారం వెళ్లడం జరిగింది.గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన కృషికిగాను ఈ గౌరవం లభించింది.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మహిళా సాధికారత సమాన హక్కులపై ప్రసంగం ఉండ నుందని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కు,జిల్లా కలెక్టర్ దివాకరకు, జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారులకు సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతినిధుల పేరుతో భర్తల పెత్తనం..
# చర్యలు తప్పవా?

- పేరుకే మహిళా సాధికారత
- పెత్తనం ఉత్తమటేనా!




**చెన్నారావు పేట మార్చి 10 (ప్రజా జ్యోతి )** మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో మహిళా సర్పంచుల అధికారాలను వారి భర్తలు చెలాయిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, అధికారిక పర్యటనల్లో సర్పంచులు పాల్గొనాల్సి ఉండగా, వారి స్థానంలో భర్తలే హాజరవుతూ ఫొటోలకు ఫోజులిస్తున్నారు.అంతేకాకుండా, పత్రికా ప్రకటనల్లోనూ సర్పంచ్ పేరు పక్కన తమ పేర్లను తగిలించుకుంటూ తామే సర్పంచ్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనులు చేసేటప్పుడు కూడా మహిళా ప్రజాప్రతినిధులు కనుమరుగై, వారి భర్తలే అన్నీ తామై నడిపిస్తుండటంతో సామాన్య ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మహిళా సాధికారత కోసం కేటాయించిన పదవుల్లో ఇలాంటి షాడో సర్పంచుల జోక్యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కోటగుళ్లలో ఎస్ఐ అమూల్య స్వామి వారికి ప్రత్యేక పూజలు





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 10** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో టేకుమట్ల ఎస్ఐగా నియమితులైన గైకవాడ అమూల్య మంగళవారం గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురం రెండవ ఎస్ఐ గా పనిచేసిన అమూల్య మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్ఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కెటీపిపిలో నిరసన



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 10** కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగా సంస్థలను ప్రైవేటుపరం చేయడం సరైంది కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 1104,327,1335, టిజిపిఈఏ, టీఎస్ ఈఏ ఈఏ, అకౌంట్స్ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ, బీసీ, ఓసి అసోసియేషన్, సిఐటియు, ఏఐటియుసి, డిప్లమా అసోసియేషన్, టిఆర్వికేఎస్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి బృందం



**వెంకటాపూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి):** ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి లో జరుగుతున్న పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా రామప్ప దేవాలయాన్ని ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ సాయి నిరంజన్ గారి ఆధ్వర్యంలో సింగరేణి డిస్ట్రిక్ట్ నుండి వివిధ ఏరియాలో నుండి తరలివచ్చిన పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ గైడ్ వారికి ఆలయ చరిత్రను మరియు ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కౌట్స్ లీడర్స్ శ్రీనివాసారావ్, స్వామి, మాస్టర్స్ రమేష్, కుమార్, భాస్కర్, శైలజ, ప్రకాష్, సుమన్ ,నీలిమ , దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకం ఎమ్మెల్యే గండ్ర





**గణపురం ప్రజాజ్యోతి మార్చి** గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు.గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో పశువులకు సోకే గాలికుంట వ్యాధి నివారణకు టీకా కార్యక్రమాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించి పశువులకు టీకాలు వేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. గాలికుంట వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ప్రభుత్వం రైతుల పశుసంపదను కాపాడేందుకు పలు చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, ఉపసర్పంచ్ మారబోయిన ఐలయ్య,ప్రజాప్రతినిధులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ఓపెన్ వెల్ మోటారు చోరీ..!





**వెంకటాపూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి ):** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గుర్తు తెలియని దుండగులు కేతిరి బిక్షపతి అనే రైతుకు చెందిన ఓపెన్ వెల్ మోటారును దొంగిలించారు.రైతు బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని గంగిరెద్దుల గూడెం సమీపంలో ఉన్న చిన్నమాట వద్ద మోరంచ నీటిని వినియోగిస్తూ మూడు ఎకరాలు సాగు చేసేందుకు టెక్స్ మో కంపెనీకి చెందిన రూ. 45వేల రూపాయల విలువగల ఓపెన్ వెల్ మోటార్ ను ఏర్పాటు చేసుకున్నాడు. పైపులు నరికిన దుండగులు మోటారును ఎత్తుకెళ్లారు. దీనిపై వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధిత రైతు తెలిపారు.ఇప్పటికే లక్ష్మీదేవి పేట పరిధిలో మోరంచ వెంట ఉన్న మోటార్లలో గతంలో చాలా వరకు దొంగిలించడం, విద్యుత్ స్టార్టర్లను,వైర్లను ఎత్తుకెళ్లిన సంఘటనలు తరచుగా జరుగుతున్నట్లు రైతులు తెలిపారు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## గణపురం నూతన ఎస్ఐ బి అశోక్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 10** గణపురం నూతన ఎస్ఐ గా బి అశోక్ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మొగుళ్లపల్లి ఎస్ఐ గా పనిచేసిన బి అశోక్ మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా గణపురం ఎస్ఐ గా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన రేఖ అశోక్ ఎస్ పి అటాచ్ వెళ్లారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అశోక్ ను సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు

- **భవనాల మరమ్మతులు వెంటనే చేపట్టాలి**




**నల్లబెల్లి, మార్చి 10 (ప్రజాజ్యోతి):** మండలంలోని అనేక ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పశువైద్యశాలలు సరైన నిర్వహణ లేమితో శిథిలావస్థకు చేరుతున్నాయి. ఎప్పుడు కూలిపోతుందో నన్న భయంతో ఉద్యోగస్తులు కాలం వెల్లదీస్తున్నారు ప్రమాదంలో ఉన్న ఈ భవనాలు త్వరితగతిన మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు వచ్చే అంగన్వాడీలు మరింత ప్రమాదకర స్థితిలో ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల భవనాల్లో రంధ్రాలు, పలుచబడిన గోడలు, జారిపోయిన పైకప్పులతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పశువైద్యశాలల్లో చెదిరిన పైకప్పులు, పాడైపోయిన గోడలు వైద్య సేవలను అడ్డుకుంటున్నాయి. గ్రామ పంచాయతీల్లో పత్రాల సంరక్షణ కూడా కష్టంగా మారి అధికారులకు ఇబ్బందులు నెలకొన్నాయి. కొత్త భవనాల నిర్మాణం ఎప్పటి క పడుతుండగా, కనీసం పాత భవనాలకు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల్లో అసంతృప్తి పెంచుతోంది. భద్రత, సేవల నాణ్యత కోసం పాత భవనాలను తక్షణమే మరమ్మతులు చేసి ఆకర్షణీయంగా మార్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఉప్పరపల్లి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

- **దాత లక్ష్మీ నర్సయ్య ఉదారత.**







**చెన్నారావుపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూరిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నర్సయ్య అండగా నిలిచారు. పదవ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులతో పాటు, పాఠశాలలో అత్యుత్తమ మార్కులు మరియు అధిక హాజరు శాతం కలిగిన విద్యార్థులకు సుమారు 5,000 విలువైన స్టేషనరీ సామగ్రిని ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇలాంటి చేయూతనివ్వడం వల్ల వారిలో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ తెలిపారు.సమాజ సేవలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతృత్వంతో ముందుకు వచ్చిన లక్ష్మీ నర్సయ్య ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత తెలంగాణే ప్రధాన లక్ష్యం

- **ఈగల్ టీమ్ ఏసిపి బుచ్చయ్య**
- **డ్రగ్స్ వినియోగిస్తే 1908 సమాచారం ఇవ్వాలి**






**రాయపర్తి, మార్చి 10,ప్రజా జ్యోతి** డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈగల్ టీమ్ ఏసిపి బుచ్చయ్యఅన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్దులకు మత్తు పదార్థాలు,సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి బుచ్చయ్య మాట్లాడుతూ మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది యువత భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఎన్నో కుటుంబాలు చితికి పోయి తల్లిదండ్రుల ఆశలు అడి ఆశలు అవుతున్నాయని అన్నారు.ఇలాంటి అరాచక శక్తులను సమాజం నుండి ఏరిపారేయాలనిఅన్నారు.యువత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.యువత సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని పడి మోసపోవద్దని అన్నారు.విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.ఏవరైనా డ్రగ్స్ ను వినియోగించిన,విక్రయించిన 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి, తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్,ఎంపీడీవో గుగులోత్ కిషన్,పాఠశాల ప్రదానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి,కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత,ఉపసర్పంచ్ మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై జీవఎరువులు..!

- **-రైతులు ఖర్చు తగ్గించుకొని లాభదాయకమైన వ్యవసాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..**
- **-మండల వ్యవసాయశాఖ అధికారి బి.జగదీశ్వర్**



**సంగెం,మార్చి10(ప్రజాజ్యోతి):** ప్రస్తుత సాగుకాలంలో పంటల దిగుబడిని పెంచుకోవడంతో పాటు,నేల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి రైతులు రసాయనిక ఎరువుల పై ఆధారపడటం తగ్గించి,జీవ ఎరువుల వైపు మళ్లాలని మండల వ్యవసాయశాఖ అధికారి బస్వపత్రి జగదీశ్వర్ సూచించారు.ఇందులో భాగంగా సంగెం మండలంలోని రైతులకు ట్రైకోడెర్మా విరిడి ఫాస్ఫరస్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి జీవ ఎరువులను ప్రభుత్వం సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు

**ట్రైకోడెర్మా విరిడి:** ట్రైకోడెర్మా విరిడి వాడకం వల్ల నేల ద్వారా సంక్రమించే అనేక రకాల శిలీంధ్ర వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చు ముఖ్యంగా వేరు కుళ్ళు,ఎండు తెగులు,నారు కుళ్ళు వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి ఇది పంటను కాపాడుతుంది.ఇది కేవలం వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే కాకుండా,విత్తనాల మొలకశక్తిని మెరుగుపరుస్తుంది వేర్ల వ్యవస్థ బలంగా పెరగడానికి దోహదపడుతుంది

**వినియోగించే విధానం:**
రైతులు దీనిని మూడు పద్ధతుల్లో వాడవచ్చు.కిలో విత్తనానికి 4 నుండి 5 గ్రాముల పొడిని కలిపి విత్తన శుద్ధి చేసుకోవచ్చు.నాటే ముందు మొక్కల వేర్లను ఈ ద్రావణంలో 30 నిమిషాల పాటు ఉంచి వేర్ల ముంచివేత పద్ధతిని పాటించవచ్చు.లేదా ఎకరాకు 2-4 కిలోల పొడిని సేంద్రియ ఎరువులతో కలిపి నేలలో నేరుగా చల్లుకోవచ్చు.

**పీఎస్బీ:** భూమిలోని నిక్షిప్త పోషకాల విడుదలకు కీలకం నేలలో సహజంగా ఉండే ఫాస్ఫరస్(భాస్వరం) గడ్డకట్టి మొక్కలకు అందకుండా పోతుంది.పీఎస్బీ జీవ ఎరువులు ఈ భాస్వరాన్ని కరిగించి మొక్కలకు సులభంగా అందేలా చేస్తాయి.దీని వల్ల మొక్కల పెరుగుదల బాగుండటమే కాకుండా,పుష్పించడం గింజల నాణ్యత పెరుగుతుంది.ఫలితంగా రసాయన ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది

**వినియోగించే విధానం:** దీనిని కూడా విత్తన శుద్ధి,వేర్ల ముంచివేత నేలలో కలిపి వాడవచ్చు.అంతేకాకుండా దీనిని నీటిలో కలిపి పంటలపై ఫోలియర్ స్ప్రే (పిచికారీ)రూపంలో కూడా వినియోగించే అవకాశం ఉంది.. సబ్సిడీపై లభించే ఈ జీవ ఎరువులను రైతులు,రైతు వేదిక సంగెంలో సంప్రదించాలని భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలి అని పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు తమ పరిధిలోని ఏఈఓ లను సంప్రదించి కూడా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.ఈ అవకాశాన్నిసంగెం మండల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## ఉన్నత లక్ష్యాలే ఉన్నతికి మెట్లు

- **యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డీఎస్పీ పి. భిక్షపతిరావు**
- **రంగాపురంలో బాలల భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు**




**నల్లబెల్లి, మార్చి 10 (ప్రజా జ్యోతి ):** యువత మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని డీఎస్పీ పి. భిక్షపతిరావు సూచించారు. మంగళవారం నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బాలల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఆయన, యువత పెడదోవ పట్టకుండా జాగ్రత్త వహించాలని కోరారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, డాక్టర్ పి. ఆచార్య, రెవెన్యూ ఆర్ ఐ, పంచాయతీ కార్యదర్శి (జీపీఓ) శ్యామ్, ఉప సర్పంచ్ రామ్మూర్తి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# చిన్నారుల పౌష్టికాహారం నాణ్యత పై ప్రత్యేక దృష్టి

- అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- సర్పంచ్ కావిరి అర్జున్



**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజా జ్యోతి**

ఏటూర్ నాగారం మండలంలోని రోహీర్ .గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం రోహీర్ గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతగా అందుతున్నదా లేదా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే అంగన్వాడీ రిజిస్టర్ లను తనిఖీ చేసి పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.తదనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం (మిడ్ డే మీల్) నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రతతో, నాణ్యమైన ఆహారం వడ్డిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించి పాఠశాల సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారం ప్రతి రోజు నాణ్యతగా పిల్లలకు అందేలా అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య గ్రామ అభివృద్ధికి కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండ గొర్ల తిరుపతి, కార్యదర్శి వీరు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శం

- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి, మార్చి 10, ప్రజా జ్యోతి** మహిళా విద్యకు పునాది వేసి సమాజంలో మహిళా విద్య కోసం ,సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన, అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గ్రామ ప్రథమ పౌరురాలు గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి పురస్కరించుకొని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామ సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆమె చేపట్టిన విద్య ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య స్వతంత్రం సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఆచరించాలని ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, దళిత రత్న అయిత మల్లేష్, వార్డ్ మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, దొంత మల్ల భీమేష్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, దళితరత్న పోలేపాక బిక్షపతి, బిల్ కలెక్టర్ కారుబోతుల రామచంద్రయ్య, కొండేటి రాజు, పిల్లి రాజు, భద్రయ్య, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టిన వార్డ్ కౌన్సిలర్లు



**నర్సంపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ ఆదేశాల మేరకు వార్డులో శుభ్రత-పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి భూక్య మత్రునాయక్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, వార్డు ప్రజలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడానికి తమ వంతు ప్రయత్నం కొనసాగుతుందని ఈ సందర్భంగా కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడిమాలపు దామోదర్, జయసింగ్, పోగుల శ్రీను, భీముడు, బొంత రజనీకాంత్, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 10,** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ కోడెపాక రఘుపతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మానవ మనుగడకు కాలుష్య నివారణకు చెట్లు జీవనాధారం అన్నారు. వారితోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి,బొమ్మ రాజమౌళి,సదయ్య, శ్రీనివాస్ శంకర్ ఉస్మాన్ అలీ, నీలిమా రెడ్డి, సరళాదేవి, కల్పన, విజయలక్ష్మి , సుజాత, బుజ్జమ్మ, సి ఆర్ పి రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**శాయంపేట మార్చి 10 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నేడు మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకము సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఫణిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 24 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు, క్షేత్ర సహాయకులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## విశారదన్ మహారాజ్ ను వెంటనే విడుదల చేయాలి

- విశారదన్ మహారాజ్ ను వెంటనే మాకు చూపించక పోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తాం




**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలో స్థానిక పాత్రికేయులతో. ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మాట్లాడుతూ ఖమ్మం వెలుగుమట్ల భూ బాధితుల కోసం నిరాహారదీక్ష చేస్తున్న డా. విశారదన్ మహారాజ్ ను మంగళ వారం తెల్లవారుజామున పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. విశారదన్ ని వెంటనే విడుదల చేయాలి. బాధితుల పక్షాన శాంతి యుతంగా నిరాహార దీక్ష చేస్తున్నకూడా అరెస్టు చేసి పోలీసులు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బి సి. ఎస్ సి. ఎస్ టీ. జాక్. కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పోలీసుల తీరును ఖండిస్తున్నాం అన్నారు. మా నాయకుడు విశారదన్ మహారాజ్ ను వెంటనే విడుదల చేయాలి లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం ఇప్పుడే మొదలవుతుంది. అన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనం గా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజా జ్యోతి** భారతదేశంలో మహిళల విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కస్తూరిబా పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు. మహిళల విద్యాభివృద్ధికి సమాజంలో సమానత్వానికి ఆమె చేసిన కృషి ఎంతో గొప్పదని ఈ సందర్భంగా తెలిపారు.విద్యార్థులు ఆమె జీవితం నుంచి ప్రేరణ పొందుతూ చదువులో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు. సమాజంలో అమ్మాయిలకు విద్య ఎంతో అవసరమని సావిత్రిబాయి పూలే జీవితం మనకు గొప్ప సందేశం ఇస్తుందని పేర్కొన్నారు.

## యాక్సిడెంట్ లో గాయపడిన సమ్మయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ఏటూర్ నాగారం మార్చి 10 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన ఊట్నూరి సమ్మయ్య యాక్సిడెంట్ లో కాలుకు గాయమై విరగడంతో శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు, గంపల శివకుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సమ్మయ్యను కలసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని మామూలు జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే సమ్మయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.అదేవిధంగా సమ్మయ్య తమ్ముడు ఊట్నూరి బిక్షపతి ని కూడా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన



వారు ధైర్యంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ



**తరిగొప్పుల మర్చి 10 ప్రజాజ్యోతి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల, మరియాపూర్, సోలిపూర్, పోతారం గ్రామాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సీఐ,మరియు తరీగోప్పుల ఎస్ఐ పోలీస్ సిబ్బందితో పాటు రెవెన్యూ, మెడికల్, పంచాయతీరాజ్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్‌లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు

## ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని పెంచవచ్చు

- వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్




**వెంకటాపూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి):** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ క్లస్టర్ ఏఈఓ సునీల్ కుమార్ అన్నారు.మంగళవారం పాలంపేట గ్రామంలో (నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్)పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల సాగు ఖర్చు తగ్గడం,భూమి సారాన్ని పెంచుకోవడం,ఆరోగ్యకర మైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం,పర్యావరణం కాపాడుకోవడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం కోసం ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఆర్పీలు వీరమల్ల సరళ,ఎలగొండ అరుణ,గ్రామ రైతుసంఘం సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం




**ములుగు మార్చి 10 (ప్రజా జ్యోతి):** ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామపరిధి శ్రీరాములపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జవాన్ గోనె రమేష్ కుటుంబాన్ని ఎక్స్ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రమేష్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.35 వేల రూపాయలు అందజేసి భరోసా కల్పించారు.రమేష్ మృతి తీరని లోటు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శ్రీనివాస్,సెక్రటరీ బి. శ్రీనివాస్, అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- చెన్నారావుపేటలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గర్జన.
- విద్యార్థులకు ఈగిల్ ఫోర్స్ క్రీడా కిట్ల పంపిణీ.
- బాలల భద్రతపై అవగాహన కల్పించిన తాసిల్దార్ అబిద్ అలీ, టీజీఎన్ఎబి సీఐ రవీందర్, ఎస్సై రాజేష్ రెడ్డి.



**చెన్నారావుపేట మార్చి 10 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ మండలంలో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం చెన్నారావుపేట, అక్కల్ చెడ, అమినాబాద్ గ్రామాలతో పాటు స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బాలల భద్రత – డ్రగ్స్ వ్యతిరేక పోరాటంపై భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ అబిద్ అలీ,టీజీఎన్ఎ సీఐ రవీందర్ చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును చిదిమేస్తోందని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో భాగంగా ఈగిల్ ఫోర్స్ తెలంగాణ బృందం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసింది. ఆటపాటలతో కూడిన విద్యే పరిపూర్ణమైన ఎదుగుదలకు తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.ఏదైనా ఆపద కలిగినా లేదా డ్రగ్స్ సమాచారం తెలిసినా వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ కు లేదా 8712671111 వాట్సాప్ నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రషీద్, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, సర్పంచులు, పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగు

- . కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది.
- . ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం.
- . పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు.
- . ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లతో భరోసా ఇస్తున్న ప్రభుత్వం.
- . ప్రజా పాలనలో పేదల జీవనోపాధికి నూతన వెలుగు.





**తారీగోప్పుల మర్చి 10 ప్రజాజ్యోతి:** ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతోంది. ఈ సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలోని జగ్గయ్యపేటలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో జరిగింది. తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వ రాజు, మండల జనరల్ సెక్రటరీ ఇంద్రారెడ్డి, గ్రామ 13వ వార్డు మెంబర్ దామెర సునీత సుజన్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి, సీనియర్ నాయకులు, యువజన నాయకులు మహేందర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ లబ్ధిదారుడైన గొలుసుల రాజు మాట్లాడుతూ, తన సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉండటం చూసి ప్రతిపక్ష నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజా పాలనలో తరిగొప్పుల మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కూడా చేపడతామని, ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం మరోసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. అందువల్ల ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లా?

- తాడిచెర్ల ఓసీపీ డేంజర్ జోన్లో సర్వే చిత్రాలు
- నివాసయోగ్యంగా లేకున్న నివాస గృహాలుగా నమోదు
- పైసా వసూళ్లే కారణమా..
- నిజమైన అర్హులైన వారికి అన్యాయమా

**మల్హర్, మార్చి 10 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి బ్లాక్ 01 ఉపరితల బొగ్గు గని కి 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలకు గత పదిహేను రోజులగా రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. కాగ రెవెన్యూ సర్వే చేస్తున్న జాబితా పట్ల నిర్వాసితులు గందరగోళానికి గురవుతున్నారు. గతంలో సర్వే చేసిన అధికారులు ఉన్నది ఉన్నట్లుగా లేనిది ఉన్నట్లుగా సర్వే చేసి తప్పుడు నివేదిక అందజేసినట్లు ప్రస్తుత రెవెన్యూ అధికారులు అట్టి జాబితానే నివాస యోగ్యత గృహాలుగా సర్వే చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2022 పిలిమినరి నోటిఫికేషన్ కు ముందు రెవెన్యూ అధికారులతో జిల్లా ఉన్నతాధికారులు సర్వే చేయించగా అప్పటి అధికారులు ఆమ్యామ్యాలు తీసుకుని ఉన్నది ఉన్నట్లుగా లేనిది ఉన్నట్లు నమోదు చేసినట్లు నిర్వాసితులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. దింతో అనేక ఏళ్ల పాటు నివాసం ఉంటున్న తమ గృహాలను రెవెన్యూ అధికారులు నివాస యోగ్యత గృహాలను నమోదు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సర్వేల పేరుతో తమను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. డేంజర్ జోన్లో ఉన్న ఇళ్ళను నివాస గృహాలను రీసర్వే చేసి నివాస గృహాల అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పటి అధికారులు తమను అనేక ఏళ్ల పాటు నివాసం ఉంటున్న నివాస ఆమోద యోగ్యతం కాని గృహాలుగా నమోదు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో రీసర్వే చేసి స్థానిక నిర్వాసితులను గుర్తించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**సర్వే పేరుతో బేరసారం...**

సర్వే పేరుతో డేంజర్ జోన్ గృహాల్లో బేరసారాలు జోరుగా సాగుతూన్నా యనే ఆరోపణలు పెద్ధ ఎత్తున వినిపిస్తున్నాయి. మీ ఇల్లు నివాస యోగ్యత గృహంలో లేదని దానికి కొంత చెల్లిస్తే నివాసయోగ్యత గృహంగా నమోదు చేస్తామని అందుకు రూ 15 వేల రూపాయల నుండి 20 వేల చెల్లిస్తే నివాసయోగిత గృహంగా నమోదు చేస్తామని నమ్మబలుకుతూ అక్రమంగా భారీగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ పేరును నివాసయోగ్యంగా గుర్తించేందుకు తాము అన్ని రకాలుగా దగ్గరుండి చూసుకొని పునరావాస ప్యాకేజీ పరిహారం ఇప్పించేందుకు చొరవ తీసుకుంటామని నిర్వాసితులకు నచ్చచెప్పుతూ అందిన కాడికి దండుకుంటున్నట్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

**డబ్బులు ఇచ్చి మోసపోవద్దు... తహసీల్దార్ కె రవి కుమార్**

కాటారం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తాడిచెర్ల ఓసీపీ కి 500 మిట్లర్ల డేంజర్ జోన్ పరిధిలో ఇండ్ల సేకరణకు సర్వే జరుగుతున్నట్లు తాసిల్దార్ తెలిపారు. డేంజర్ జోన్ గృహాలకు పరిహారం ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ప్రజలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని తాసిల్దార్ కె రవి కుమార్ తెలియజేశారు. సర్వే బృందం మీ ఇంటికి వచ్చినపుడు వారికి తగిన సమాచారం ఇచ్చి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ టీకాలు వేయించుకోవాలి

- తేట్టకుంట తండాలో ఆవులు, గేదెలలో గాలికుంటు వ్యాది నివారణకు టీకాలు వేయించాలి
- పశు వైద్యాధికారి శృతి



**రాయపర్తి మార్చ్ 10 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండాలో మంగళవారం గ్రామంలో ఆవులు మరియు గేదెలలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించనైనది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సంతోష్ మరియు రాయపర్తి పశు వైద్యాధికారిని డాక్టర్ శృతి, వి. ఏ గణేష్, కపిల్ గోపాలమిత్ర రమేష్ మరియు పశుపోషకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎం బాలకృష్ణ ఆకస్మికంగా సందర్శించినైనది.గాలికుంటు వ్యాధి సోకిన పశువు అధిక జ్వరంతో బాధపడుతుంది. కాలి గిట్టలలో మరియు నోటిలో పుండ్లు ఏర్పడతాయి. కాబట్టి రైతులు అందరూ తప్పనిసరి తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకా వేయించాలి అని జిల్లా వైద్యాధికారి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏప్రిల్ 9 వ తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు.

## మైనర్లకు తల్లి తండ్రులు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

- మైనర్ లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధం
- విద్యార్థులకు కౌన్సెలింగ్
- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై బి. మహేష్

**ఏటూరునాగారం మార్చి 10 ప్రజా జ్యోతి** మైనర్ విద్యార్థులు వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ ఏటూరునాగారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు నడుపుతున్న మైనర్ విద్యార్థులకు ఎస్సై బి. మహేష్ కౌన్సెలింగ్ నిర్వహించారు.పరీక్షల సమయాల్లో విద్యార్థులు తొందరలో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, తల్లి దండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీసులు విద్యార్థుల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, శిక్షల కంటే ముందుగా అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర మోహన్.గోపీ.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఒక పూట భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ పలిమేల
- అంగన్వాడి సెంటర్లలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం
- అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ



**పలిమెల మార్చి 10 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం లో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు ఒకపూట భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పుష్పలత తిరుపతి సమావేశంలో అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఒక పూట భోజన పథకం ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయడంతో పాటు అంగన్వాడి సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంగన్వాడీ టీచర్లు సుశీల, కృష్ణ భాయి, సత్యవతి, ఆశా వర్కర్ లు పద్మ, వార్డు సభ్యులు రమేష్, రాజేశ్వరి, నరసింహారావు, ప్రశాంతి, శేఖర్, బాబు మరియు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల గోడపత్రికలను ఆవిష్కరించిన సర్పంచ్



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 10,** అడ్మిషన్ క్యాంపెనియన్లో భాగంగా మంగళవారం చిట్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తౌటం లక్ష్మీ తో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల లో గల వసతులు, కోర్సులు, ఇతర సౌకర్యాల తెలిపి , త్వరలోనే నూతన భవన ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. సానుకూలంగా స్పందించి అడ్మిషన్స్ కూడా ఇప్పిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు త్వరలో ఒక అవగాహన సమావేశం కూడా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కళాశాలకు చెందిన వాల్ పోస్టర్స్ సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో తౌటం నవీన్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఈశ్వరయ్య, డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి సంజయ్ కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు రెండవ విడత 9 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, గ్రామ సర్పంచ్ హసీనాబాన్ అక్బర్ ఖాన్ హాజరయ్యారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మొదటి రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభించరు. ఈ కార్యక్రమానికి టి వో టి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు హాజరయ్యారు.




## మూగ, మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం



**పర్వతగిరి, మార్చి 10 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన మట్టపల్లి విజయ (56) కుమారుడు మిట్టపల్లి రాము( కిట్టు ) (35) అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. రాము పుట్టుకతోనే మూగగా ఉండటంతో పాటు మతిస్థిమితం కూడా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. తేదీ 5 మార్చి 2026 ఉదయం సుమారు 11 గంటల సమయంలో తల్లి స్నానం చేసి వచ్చి భోజనం పెట్టేందుకు వెళ్లి వచ్చేసరికి రాము ఇంట్లో కనిపించలేదని తెలిపారు. అనంతరం బంధువులు, పరిచయస్తుల ఇళ్లలో వెతికినా ఎక్కడా కనిపించలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. రాము సుమారు 5 అడుగుల ఎత్తు, కోల ముఖం కలిగి ఉండి ముఖంపై గీతల మచ్చలు ఉంటాయి. ఇంటి నుండి వెళ్లిన సమయంలో బ్లూ కలర్ నెక్ హాఫ్ హ్యాండ్స్ టీషర్ట్, గ్రే–బ్లాక్ మిక్స్ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ ఘటనపై పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతని గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712685028 లేదా ఎస్ ఐ ఫోన్ నంబర్ 8712685242 కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## గాలికుంటు వ్యాధులకు టీకాలు తప్పనిసరి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 10,** మూడు నెలలు పైబడిన దూడలకు ఆవులకు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి అని ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న అన్నారు. మంగళవారం సర్పంచ్ తౌటం లక్ష్మి ,వార్డు మెంబర్ తౌటం నవీన్ లు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాలలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఉచితంగా అందించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్ అప్పని మాట్లాడుతూ గాలికుంటు నివారణ టీకాల ద్వారా పశువుల ఆరోగ్యంతో పాటు పాల దిగుబడి పెరుగుతుందన్నారు. 135 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. వచ్చే నెల 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల పశువుల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కవిత దివ్య కరుణాకర్ రాజేందర్ రెడ్డి లక్ష్మణ్ రైతులు పాల్గొన్నారు

## చిట్యాల నూతన ఎస్ఐగా పోచంపల్లి సతీష్ బాధ్యతల స్వీకరణ




**చిట్యాల( ప్రజా జ్యోతి )మార్చి 10,** చిట్యాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోచంపల్లి సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భూపాలపల్లి టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వీరు, బదిలీపై చిట్యాల కు వచ్చారు గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన జి. శ్రావణ్ కుమార్ స్థానంలో సతీష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రావణ్ కుమార్ భూపాలపల్లి టౌన్ కి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సతీష్ మాట్లాడుతూ మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన పోలీస్ సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

## ఘనంగా నాగుర్ల వెంకన్న పుట్టినరోజు వేడుకలు..

- -కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన ఫర్టిలైజర్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**సంగెం,మార్చి10(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంగెం మండల పర్టీలైజర్ సిడ్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాగూర్ల వెంకటేశ్వర్లు సామాజిక సేవలో ముందుండి పని చేస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్టీలైజర్ సిడ్ డీలర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాజ్యోతి కథనంతో కదిలిన అధికారులు....

# అంగన్వాడి కేంద్రం తనిఖీ..




ప్రజాజ్యోతి

10 Mar 2026 - Page 5

అంగన్వాడి కేంద్రం గాలికే.. పర్యవేక్షణ ఎక్కడ..?

గ్రామ సభలో మండిపడ్డ గ్రామస్థులు..

**పర్వతగిరి, మార్చి 10 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సంప్ల తండా అంగన్వాడి కేంద్రంలో నెలకొన్న సమస్యలపై ఇటీవల వెలువడిన ప్రజాజ్యోతి వార్తా కథనం అధికార యంత్రాంగాన్ని కదిలించింది. కథనం వెలువడిన నేపథ్యంలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ నీరజ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఏబీ తండా సర్పంచ్ గుగులోతు కిషన్ నాయక్, ఉపసర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఎం.డి. రజాక్ కూడా పాల్గొన్నారు. కేంద్రంలోని నిర్వహణ, హాజరు, పోషకాహార పంపిణీ విధానంపై అధికారులు సమీక్షించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు గుడ్లు, పాలు, బాలామృతం వంటి పోషకాహారాన్ని పంపిణీ చేసి, అంగన్వాడి సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండా ప్రజలు అంగన్వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రానికి హాజరై పోషకాహారం తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను తప్పక పొందాలని తెలిపారు.

## ఉపేంద్రమ్మ మృతి పట్ల సీఐ రాజగోపాల్ నివాళి



**పర్వతగిరి, మార్చి 10 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన ఎంఆర్సిబి ఫౌండర్, చైర్మన్ మట్టపల్లి వాసుదేవరావు, దేవేందర్ రావు, అశోక్ రావుల తల్లి మట్టపల్లి ఉపేంద్రమ్మ ఇటీవల మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ రాజగోపాల్ ఆమె నివాసానికి వెళ్లి ఉపేంద్రమ్మ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఐ రాజగోపాల్, ఉపేంద్రమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఉపేంద్రమ్మ కుటుంబానికి గ్రామంలో మంచి పేరు ఉందని, ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరావు, జమాల్పురం మాజీ సర్పంచ్ గోపాలరావు, వంశీరావు తదితరులు పాల్గొని ఉపేంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## షైన్ హైస్కూల్ లో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 10.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ హై స్కూల్ నందు మంగళవారం రోజున సోషల్ వీక్ సెలబ్రేషన్స్ సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వద్ద ఉన్న వివిధ రకాల పుస్తకాలను సుమారుగా 100కు పైగా పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాను చందర్ మాట్లాడుతూ, పుస్తకాల విలువ పుస్తకాలు విద్యార్థుల జీతం పై చూపే ప్రభావం గురించి వివరించారు. అలాగే విజ్ఞానానికి పెద్ద వేదిక పుస్తక ప్రదర్శన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి ఇన్చార్జి రాజేష్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించాలి





**వెంకటాపురం,మార్చి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈనెల 14 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు గత సంవత్సరం మార్కుల కంటే ఈ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ అన్నారు.మంగళవారం స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఏపీసి చైర్మన్ స్వరూప రాణి,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,ఉప సర్పంచ్ సన్నీ హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షల్లో గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధించిన గుడిమెట్ల లిఖితకు మండల కేంద్రానికి చెందిన శ్రీదేవి రూ.5 వేల నగదు బహుమతిగా విద్యార్థిని తండ్రి రమేష్ కు సర్పంచ్ చేతులమీదుగా అందజేశారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలకు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక మాఫియా..

- - కల్లెడ అకేరు వాగులో జోరుగా తవ్వకాలు..
- - అధికారులపై గ్రామస్తుల అనుమానాలు..





**పర్వతగిరి, మార్చి 10 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామ శివారు ప్రాంతంలోని అకేరు వాగులో అక్రమ ఇసుక దందా రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇప్పుడు ఈ అక్రమ తవ్వకాలకు "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం" పేరును కవచంగా ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్లెడ పాత బ్రిడ్జి నుంచి దూప తండా పరివాహక ప్రాంతం వరకు ఉన్న అకేరు వాగులో కొంత మంది ఇసుక మాఫియా ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా భారీగా ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తీసుకెళ్తున్నామని చెప్పుకుంటూ వాస్తవానికి అక్రమంగా ఇసుకను తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ లక్షల రూపాయల అక్రమ ఆదాయం పొందుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అధికారిక అనుమతులు లేకపోయినా కొంతమంది నిర్బంధం లేకుండా వాగులోకి వాహనాలను దింపి తవ్వకాలు కొనసాగిస్తున్నారని, అధికారులు తనిఖీలు చేయాల్సిన సమయంలో మాత్రం ముందుగానే సమాచారం అందడంతో వాహనాలను దాచిపెట్టి తప్పించుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల వాగు సహజ స్వరూపం మారిపోతుండడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే భారీ వాహనాల రాకపోకల వల్ల గ్రామ రహదారులు దెబ్బతింటున్నాయని, పంట పొలాలకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరును అడ్డం పెట్టుకుని జరుగుతున్న ఈ అక్రమ ఇసుక దందాపై పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- బీసీ మద్రిగూడెం సర్పంచ్ సూరిటి రాజేశ్వరి



**వెంకటాపురం,మార్చి10 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్షమని బీసీ మద్రిగూడెం సర్పంచ్ సూరిటి రాజేశ్వరి అన్నారు.మంగళవారం పంచాయతీ పరిధిలోని గ్రామాల పాఠశాలలను సందర్శించారు.విద్యా బోధన,మధ్యాహ్న భోజనం,సరిగా అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అవి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు తెలిపారు.విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని,నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లె వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత మెగా వైద్యశిబిరం





**వెంకటాపురం,మార్చ్ 10 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో మంగళవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజల సౌకర్యార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ప్రసూతి,చంటి పిల్లలు,ఎముకలు,డెంటల్,కంటి,రక్తపోటు,మధుమేహం,జనరల్ మెడిసిన్ నిపుణులు సేవలందించారు.ఈ శిబిరంలో మొత్తం 335 మందిని పరీక్షించారు.41మందికి పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,ఉప సర్పంచ్ సన్నీ,పిహెచ్ఎన్ ఏకమ్మ,హెచ్ వి రామలక్ష్మి ,హెచ్ ఇ ఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం.

- - పిల్లల భద్రత, యాంటీ డ్రగ్, డ్రైవ్ నిర్వహణ..




**పర్వతగిరి, మార్చి 10:** ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమాన్ని పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, చింతనెక్కొండ, కొంకపాక గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు కల్లెడ ఆర్‌డీఎఫ్ స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. పర్వతగిరి గ్రామంలో విద్యార్థులు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, యువత భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాలు, సమాజంపై పడే ప్రభావాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ, పోలీసు సిబ్బంది, డీఎస్పీ శంకర్ యాదవ్, హైదరాబాద్ ఈగల్ టీమ్ సభ్యులు, పర్వతగిరి తహసీల్దార్, మెడికల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఆశా వర్కర్లు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని సీసీ రోడ్డు పనులు.. కానరాని అధికారుల పర్యవేక్షణ..



**పర్వతగిరి, మార్చి 10 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల పరిధిలోని సోమారం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలోని కల్వర్టు పై జరుగుతున్న సీ.సీ రోడ్డు నిర్మాణ పనులు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు గానీ, క్షేత్రస్థాయి సిబ్బంది గానీ పనుల వద్ద కనిపించకపోవడంతో కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారనే ఆరోపణలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. సీ.సీ రోడ్డు నిర్మాణంలో పాటించాల్సిన నిబంధనలను పట్టించుకోకుండా పనులు సాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రోడ్డు వేసిన తరువాత తప్పనిసరిగా చేయాల్సిన వాటర్ క్యూరింగ్ నిర్వహించకపోవడం వల్ల రోడ్డు నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే సి.సి రోడ్డు వేసే క్రమంలో కూడ వాటర్ చల్లకుండా దుబ్బపై వేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో నిర్మించిన సిసి రోడ్డు ఎక్కువ కాలం నిలవదని గ్రామస్తులు అంటున్నారు. పనుల నాణ్యతపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో ఇంజనీరింగ్ సిబ్బంది లేకపోవడం, కాంట్రాక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ అంశంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు హెచ్చరిస్తున్నారు.

## విద్యకు పునాదివేసి సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 10** నాటి సమాజంలో నిరక్ష రాశులయిన మహిళలు, శూద్రులకు , ప్రజలు అందరికీ విద్యను అందిస్తూ వారి హక్కుల కొరకు సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం జరిపారు. చిత్రపటానికి పూలమాల పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 9సం. రాల వయసులో మహాత్మ జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిందని, అనంతరం ఆయన ద్వారా చదువు నేర్చుకుని బాలికలకు శూద్రులకు మహిళలకు ప్రజలందరికీ విద్యను పునాదివేసి సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. వారి హక్కుల కొరకు పోరాడిందనీ తెలిపారు. ఆమె 1831 జనవరి 3 న జన్మించి , 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో మరణించిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలె తో కలిసి 1848లో పూణేలో తొలి పాఠశాలను ప్రారంభించారని అన్నారు. సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పర్చడానికి 1852లో మహిళ సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారని, 1853లో వితంతు మహిళ అనాధ శిశుల కోసం సేవా సదానం ను ప్రారంభించారన్నారు. సమాజంలోని అంటరానితనం మూఢనమ్మకాలు కులాంతర వివాహాలు కరువు కాటకాలనుంచి ప్లేగు వ్యాధి నుండి అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త రచయిత్రి కవి సావిత్రిబాయి పూలే అని ఆమె చేసిన సేవలు మరువలేనివనీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ నాల్గవ వార్డు వార్డు సభ్యులు తౌటం నవీన్, గోల్కొండ సురేష్ గురుకుంట్ల కిరణ్ గుర్రపు తిరుపతి రాజమౌళి పాముకుంట్ల చందర్ సినీ గేయ రచయిత మ్యాదరి సునీల్ జానపద గేయ రచయిత దాసరపు నరేష్ గడ్డం కొమురయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య నాయకులు ఉయ్యాల రమేష్ రాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు